# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**అడ్డతీగల, పెన్ పవర్ ,మార్చి 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలోని అడ్డతీగల మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 364 మంది విద్యార్థుల్లో 363 మంది హాజరయ్యారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు కాగా, అందరూ హాజరయ్యారు. అయితే బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నమోదైన 187 మంది విద్యార్థుల్లో ఒకరు మాత్రమే గైర్హాజరయ్యారు.

పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కాగా, విద్యార్థులు 9 గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు. ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 18 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదనపు భద్రతా చర్యగా పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేసి, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించే ముందు సమగ్ర తనిఖీలు నిర్వహించారు.

పరీక్షల మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



చోటుచేసుకోకుండా, శాంతియుతంగా ముగియడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

# సీతానగరంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 17:** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో దేవి ఫిషరీష్ సహకారంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సీతానగరం గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడానికి దేవి ఫిషరీష్ యాజమాన్యం, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సందర్భంగా యజమాని వీర్రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు ముమ్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి ఫిషరీష్ ఆకాష్, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడపా భరత్, కన్నబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ, బొద్దిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, కోడూరి సత్యనారాయణ, ముత్యాల సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, గూడపాటి సత్యనారాయణ, కుదప మురళీకృష్ణ సీతానగరం గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## పెదపళ్ళ గ్రామ దేవత పోలేరమ్మకు రూ 2.7 లక్షల విలువైన రజత కిరీటం సమర్పణ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 17:**ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ వారి కి పెదపళ్ళ గ్రామానికి చెందిన జాస్తి వారి వంశీకులు వెండి కిరీటాన్ని సమర్పించారు. రూ. 2. 7లక్షలు విలువైన వెండితో రూపొందించిన ఈ కిరీటాన్ని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. కీ. శే జాస్తి సుబ్బన్న, లక్ష్మి నరసమ్మ, సూరన్న,సత్యవతి, శ్రీరాములు సూరమ్మ దంపతులు, వారి వారసులు అందరూ కలిసి ఈ కిరీటాన్ని తయారు చేయించి అమ్మవారికి అలంకరింపచేశారు. కార్యక్రమంలో జాస్తి భాస్కరరావు, వీర్రాజు, దాసరి శారదాదేవి, జాస్తి వెంకటేశ్వరరావు, జాస్తి శ్రీనివాస్, గ్రామ పెద్దలు,మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ .ఎస్. సి మొదటి రోజు పరీక్షలకు 99.29%హాజరు

ఎంఈఓలు వరప్రసాద్ , పాచ్ఛా సాహెబ్

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 16:** పదో తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ సోమవారం ప్రారంభమైంది .ఎస్.ఎస్.సి. పరీక్షలకు 567 మంది రెగ్యులర్ విద్యార్థులలో 563 మంది విద్యార్థులు హాజరుకాగా, నలుగురు విద్యార్థులు గైర్హాజరైనారని మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్ఛా సాహెబ్ అన్నారు. ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ లో 229 మందికి 227 మంది, మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సెంటర్ లో 194 మందికి 194 మంది, పేరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెంటర్ లో 144 మందికి 142 విద్యార్థులు హాజరయ్యారని వారన్నారు. కాగా, గత సంవత్సరం పరీక్ష తప్పిన నలుగురు విద్యార్థులకు నలుగురు సోమవారం పరీక్షలకు హాజరైనారని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు.

# ఏజెన్సీలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 17 :**పోలవరం నియోజకవర్గం లోని ఏజెన్సీ గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు .ఆ గ్రామాలలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కోరారు .గత ప్రభుత్వంలోని నియోజకవర్గంలోని కొయ్యలగూడెం ,టీ నర్సాపురం ,బుట్టాయిగూడెం మండలాలలో నిర్మాణాలు ప్రారంభించి బేస్మెంట్ వరకే పరిమితం అయ్యాయని వాటిని పట్టించుకోలేదని తెలిపారు. గిరిజన గ్రామాలలో వైద్యం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా ఆగిపోయిన హాస్పిటల్స్ ని నిర్మాణం చేపట్టి వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని స్పీకర్ని, సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. అసెంబ్లీ సమావేశాలలో పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు ఏజెన్సీలో వైద్య సేవలు గురించి మాట్లాడటంతో అందరూ ఆయనని ప్రశంసించారు.

# అంతరపంటగా కోకో సాగు లాభసాటి-ఉద్యానవన అధికారిణి రిని

**గోకవరం పెన్ పవర్ మార్చి 17:** ప్రస్తుత పరిస్థితుల్లో తనకు ఉన్న భూమిలోనే ఎక్కువ పంటలు పండించుకోవడం వల్ల రైతు నికర ఆదాయం పెరుగుతుందని కోరుకొండ ఉద్యానవన అధికారిణి రిని తెలిపారు. పలు రకాల పంటలు సాగువలన ప్రధాన పంటకు నష్టం కలిగినా అంతర పంటల ద్వారా నిలకడైన ఆదాయం సంపాదించవచ్చని ఆమె అన్నారు. అంతర పంటల్లో కోకో సాగు ప్రధానమైనది అని కోకో పంటను ఆయిల్ పామ్, కొబ్బరి తోటల్లో అంతర పంటగా సాగు చేయవచ్చు అని తెలిపారు.

కోకో సాగు విధానం, యాజమాన్య పద్ధతుల గురించి హెచ్ ఓ రిని వివరించారు. కొబ్బరి ,ఆయిల్ పామ్ తోటలో హెక్టారుకు 400 నుండి 500 మొక్కలు నాటుకోవచ్చని, జూన్ జూలై మాసాల్లో కత్తిరింపులు చేయాలని చెట్టును గొడుగు ఆకారం ఉండేలా చూసుకోవాలని, పక్వానికి వచ్చిన పండులోని గింజలతో కూడిన గుజ్జును ఐదు రోజులు ట్రేలలో నిల్వచేసి ప్రతిరోజు కలుపుతూఉండాలని, గుజ్జు నుండి విడిపోయిన గింజలను బరకాలపై ఐదారు రోజులు ఎండబెట్టాలని ఆమె చెప్పారు. బాగా ఎండిన గింజలు ముదురు గోధుమరంగులోకి వస్తాయని, తేమ ఉన్న గింజల పై ఫంగస్ చేరి మంచి గింజలను కూడా పాడుచేసే ప్రమాదం ఉంది కాబట్టి గింజలు బాగా ఆరే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని తప్పుడగింజలు, పొట్టు వంటివి మంచి గింజలతో కలవకుండా ఖచ్చితంగా జాగ్రత్తపడాలని హెచ్ ఓ సూచించారు. హెక్టారుకు సుమారు 7 నుండి 10 క్వింటాళ్ళు దిగుబడి వస్తుందని క్వింటా గింజల ధర సుమారు 60,000 ఉంటుందని ఉద్యానవన అధికారిణి రిని తెలిపారు.



# ప్రతి సోమవారం-ప్రజా సమస్యల పరిష్కార వేదిక...



**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్17:** మండలంలో ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా

## దేవీపట్నం తహశీల్దార్ సత్యనారాయణ...

సమస్యల పరిష్కార వేదిక (పిఆర్.జి.ఎస్) కార్యక్రమం నిర్వహించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఆదేశాలు జారీ చేశారని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ సూచించారని దేవీపట్నం తహసిల్దార్ కే.సత్యనారాయణ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజల యొక్క దయనందిన సమస్యల పరిష్కారార్థం కోసం అత్యంత ప్రతిష్టగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక.దేవీపట్నం మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాతృశ్రీ గుబ్బాలమ్మవారి జాతరకు ముహూర్తపు రాట

**గోకవరం పెన్ పవర్ మార్చి 17 :** గోకవరం గ్రామదేవత మాతృశ్రీ గుబ్బాలమ్మవారి జాతరమహోత్సవాలకు సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ముహూర్తపు రాట వేశారు.ఈనెల 30వ తేదీ నుండి ఏప్రియల్ 3 వ తేదీ వరకు జాతర మహోత్సవాలు నిర్వహించనున్నారు.ముహూర్తపు రాట కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఆచంట రాజు,గంరెడ్డి సన్యాసిరావు,ముమ్ముడివరపు నారాయణరావు,గున్నూరి లాజరు,యాళ్ళ శేషు, ఎలుగుబంటి అబ్బులు,మహిపాల రాము, ముప్పిడి నాగేశ్వరరావు, మామిడి సత్యనారాయణ గొండేటి కోటేష్, బండి మణి తదితరులు ఉన్నారు.



# పది పరీక్షలకు పదిమంది గైర్హాజరు

**గోకవరం పెన్ పవర్ మార్చి 17:** మండలంలో ప్రారంభమైన పది పరీక్షలకు పది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ బి గౌరమ్మ తెలిపారు. గోకవరం జిల్లాపరిషత్ హైస్కూలు, కామరాజుపేట జిల్లాపరిషత్ హైస్కూలు రంపఎర్రంపాలెం జిల్లాపరిషత్ హైస్కూలు,ఏపీఆర్ఎస్ భూపతిపాలెం హైస్కూలు, వీర్లంకపల్లి గురుకుల పాఠశాలల నందు పరీక్షలు నిర్వహించినట్లు, మొదటిరోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు మొత్తం 748 విద్యార్థులకు గాను 738 మంది విద్యార్థులు హాజరైనట్లు పదిమంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

# పదవతరగతి పరీక్షకు తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 17:** జగ్గంపేట మండలంలో సోమవారం మొదలైన పదవ తరగతి పరీక్షలకు తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో ఆర్.స్వామి తెలిపారు. జగ్గంపేట మండలంలో జగ్గంపేట హైస్కూల్, కాట్రావులపల్లి హైస్కూల్, శ్రీచైతన్య, భాష్యం, స్వామివివేకానంద స్కూల్స్ లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1127మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1118 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.

# వందశాతం పన్నులు వసూలు చేసిన కార్యదర్శికి అభినందనలు



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, మార్చి 17:** 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో ప్రభుత్వం పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో గండేపల్లి మండలంలో సింగరంపాలెం గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకటరామనాథ్ పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వందశాతం పన్నులు వసూలు చేశారు. ఇంటింటికి వెళ్లి ఇంటి పన్ను, కుళాయి పన్ను కట్టించుకున్నారు. ఈ సందర్భంగా పన్నుల వసూళ్లలో చురుగ్గా వ్యవహరించి 100 శాతం పూర్తిచేసిన కార్యదర్శి వెంకటరామనాథ్ కు గండేపల్లి ఎంపీడీవో నాతి బుజ్జి అభినందనలు తెలిపారు. కార్యదర్శి వెంకటరామనాథ్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క కార్యదర్శి కూడా తమ తమ గ్రామాల్లో పన్నుల వసూళ్లపై పూర్తిస్థాయి దృష్టి సారించి వంద శాతం వసూలు చేయాలని ఎంపీడీవో సూచించారు. అలాగే కార్యదర్శి వెంకటరామనాథ్ ను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు అభినందించారు.

# వాసవి క్లబ్ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 17:** స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సోమవారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతిరోజు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారం కొత్త కృష్ణ చైతన్య సౌమ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కంచర్ల సత్యనారాయణ, బోండా వీరసత్య, దారా శ్రీనివాస్, వి.నాగసత్య, ముమ్మడివరపు సురేష్, పొట్టి వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ, లావణ్య, ఉద్ధగిరి కామేష్, నెట్టల శ్రీనివాస్, నాగలక్ష్మి, మతంశెట్టి కిషోర్, బద్ది సురేష్, వాసవి, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 17:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ లో సోమవారం అన్నదానం చేశారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ పంతం కృష్ణారావు కుమారులు పంతం సత్యనారాయణ, పంతం రాజా ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కన్నబాబు, అడపా భరత్ బాబు, దొడ్డిపట్ల బుజ్జి, దేవరపల్లి మూర్తి, దాసరి సీతారామకృష్ణ, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, ఎస్ వి ప్రసాద్, పాలాడి శ్రీను, కోడూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

